1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం డిసెంబర్ 26, 2024 www.navatelangana.com

మనుస్మృతి ప్రతుల దహనం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

మనుస్మృతి దహన్ దివస్ సందర్భంగా వజిల్లా కేంద్రం లోని బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. భవిష్యత్తులో భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనవాద రాజ్యాంగం చేసే విధంగా మనువాదులు ప్రయత్నిస్తున్నారన్నారు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమం లో చింతమల విజయకుమార్, కోలా సాయి, కిషోర్ బొల్లు, శశాంక్, గాదరి పరుశురాం ,తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్రిగూడ

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి మండలంలోని లెంకలపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది.ఎస్సై ఎం.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...నిడమనూరు మండలం మారుపాక గ్రామానికి చెందిన పోలే వంశీ చండూరు మండల కేంద్రం నందు బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు.ఎప్పటిలాగే తన పని ముగించుకొని సుమారు రాత్రి 9 గంటల సమయంలో తన అత్తగారు గ్రామమైన మండలంలోని మేటి చందాపురం గ్రామానికి బైక్ పై వస్తున్నాడు.లెంకలపల్లి గ్రామ శివారుకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.బుధవారం మృతుడి భార్య మనిషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గ్రామ రెవెన్యూ వ్యవస్థకు జీవం



- భూ భారతితో వీఆర్వోల నియామకానికి రంగం సిద్ధం
- పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏల నుంచి ఆప్షన్లు
- గ్రామ రెవెన్యూ అధికారి లేదా సర్వేయర్ గా ఐచ్ఛికం
- 15 అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ నింపాలని ఆదేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వాస్తవానికి 2022కు ముందు రాష్ట్రంలో 5వేల మందికిపైగా గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో)'గా పనిచేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 600 మంది పనిచేశారు. అయితే రెవెన్యూ శాఖలో పెరిగిపోయిన అవినీతిని నియంత్రించడం కోసమంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసింది. ఆ పోస్టుల్లో ఉన్నవారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి పంపింది.

భూ భారతితో వీఆర్వోల నియామకానికి రంగం సిద్ధం

ధరణి రద్దు చేస్తూ భూభారతిని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరణ చేస్తామని ప్రకటించారు. ఆ దిశగా ఇటీవల అసెంబ్లీలో భూభారతి అమల్లోకి తెచ్చేందుకు ఆమోదం పొందడంతో ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా చర్యలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా గతంలో ఉన్న రెవెన్యూ అధికారుల వ్యవస్థను పునరుద్ధరించడం కోసం కసరత్తు మొదలు పెట్టింది.

> బీఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ధరణిని రద్దు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని చట్టం అమలులోకి తీసుకొచ్చారు. దీంతో గ్రామ రెవెన్యూ వ్యవస్థ కు జీవం పడింది.

పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏల నుంచి ఆప్షన్లు

కొత్త చట్టం మేరకు నియామకాలు: ఇటీవల అసెంబ్లీ ఆమోదంపొందిన భూభారతి చట్టం-2024 ద్వారా సంక్రమించే అధికారాలమేరకు గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. గతంలో వీఆర్వో వ్యవస్థ రద్దుకు ముందు ఆ పోస్టుల్లో పనిచేసినవారు, వీఆర్ఎలుగా పనిచేస్తూ వివిధ శాఖల్లోకి పంపిన వారికి ఈ నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వనుంది. ఇతర శాఖలో పనిచేస్తున్నవారు తిరిగి రెవెన్యూ శాఖలో పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయాలని పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏల నుంచి ఆప్షన్లు

రెవెన్యూ శాఖ శాఖ కోరింది..

గ్రామ రెవెన్యూ అధికారి లేదా సర్వేయర్ గా ఐచ్ఛికం

డిగ్రీ చదివిన పూర్వ వీఆర్వో వీఆర్ఎలను నేరుగా రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నారు.ఇంటర్ పూర్తిచేసిన వారు, ముఖ్యంగా ఇంటర్మీడియట్లో గణిత శాస్త్రం చదివిన వారిని కూడా నేరుగా తీసుకునే అవకాశాలు ఉన్నాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. అంతేకాదు వీరిలో 10 శాతం సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉంది.

15 అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ నింపాలని ఆదేశం.

. రెవెన్యూ శాఖలో తిరిగి వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించడానికి కసరత్తు మొదలుపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం.జిల్లా కలెక్టర్లకు సర్క్యులర్ పంపిన సీసీఎల్ఏ ఈ నెల 28 నాటికి అన్ని వివరాలు పంపాలని సూచన చేశారు. వీఆర్వో వ్యవస్థ రద్దు అయిన తర్వాత వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. మున్సిపాలిటీలలో వార్డు అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో కొందరు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కూడా పొందారు. ఈ క్రమంలో మళ్లీ రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన వారిని మాత్రమే రెవెన్యూ అధికారులుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.విద్యార్హతల ఆధారంగా తిరిగి రెవెన్యూలోకి తీసుకునే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తుంది.



డిస్ట్రిబ్యూటరీ -8,9 కాలువకు

నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పుల్యా తాండ లోలెవల్ వరద కాలువ పంపు హౌస్ నుంచి హై లెవల్ కేనాల్ కుంకుడు చెట్టు తండా డిస్ట్రిబ్యూటరీ 8,9 కాలువకు బుధవారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులప్రభుత్వమని రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. 2.47కోట్లుతో వెచ్చించి ఏర్పాటు చేసిన ఏఎమ్ఆర్ పి లోలేవల్ వరద కాలువ 8,9 డిస్ట్రిబ్యూటరీ కాలువ నీటి విడుదల చేయడం తో రైతుల ఆశలు నెరవేరాయన్నారు. మండలంలోని కుంకుడు చెట్టు తండా, చలకుర్తి, బెట్టెల తండా నేరటోని గూడెం, పూలగూడెం,తిరుమల గిరి సాగర్ మండలం లోని గాత్ తండా, తూటిపేట తండా, రంగుళ్ల తండా, పాశంవారి గూతో డెం, పెద్దభాయ్ తండా, శ్రీరామ్?పల్లి ఎల్లాపురం, గరికనేటు తండా తిరుమలగిరి వరకు దాదాపు10 వేల ఎకరాల కు సాగునీళ్ల అందుతుతున్నాయని తెలిపారు. రైతులు అందరూ మెట్ట పంటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మెన్ చంద్రశేఖర్, మాజీ ఎం పీపీ రమావత్ శంకర్ నాయక్, మాజీ జెడ్పిటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, గడ్డం సాగర్ రెడ్డి,యువ నాయకులు గడ్డం పల్లి వినయ్ రెడ్డి, పగడాల నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్ల హన్మంత్ రెడ్డి, ఉంగరాల శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమావత్ చందు నాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గొంతుకోసుకున్న వ్యక్తి



నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఓ వ్యక్తి గొంతుకోసుకున్న ఘటన బుధవారం నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన సయ్యద్ నదిమ్ తన గొంతు కోసుకుని రోడ్డుపై తీవ్ర రక్త స్రావం తో ఉండగా యువకులు గమనించి అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం వచ్చారు. టూ టౌన్ ఎస్ ఐ రావుల నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని రక్తం కారకుండా తన చేతి రుమాలును కట్టి తన వాహనం లో అతడిని చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులకు తెలిజేశారు. కుటుంబ కలహాలతో 15ఏండ్ల నుండి ఒంటరిగా ఉంటూ గత కొన్ని రోజులుగా ఇంట్లో వస్తువులను కుదవబెట్టి తాగుడుకు బానిస అయ్యారని తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రెడ్డిపల్లి చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూర్ మండలం కాంగ్రెస్‌కి చెందిన రెడ్డిపల్లి సైదులు సతీమణి రెడ్డిపల్లి ప్రతిమ దశదినకర్మ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

చలో నల్గొండకు తరలిన సుశ్రుత గ్రామీణ వైద్యులు



నవతెలంగాణ-చండూరు

నల్గొండలో అద్దంకి బైపాస్ రోడ్డు ఉన్న సుశ్రుత గ్రామీణ వైద్యం సంఘం 18వ వార్షికోత్సవానికి చండూరు గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు దంతూరి సాయిలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంపి, ఆర్ఎంపి గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు నాగిళ్ళ నరసింహ, ప్రధాన కార్యదర్శి పోలగోని రమేష్, ఉపాధ్యక్షులు నల్పరాజు యాదగిరి, వేంపటి రవి, నేర్లకంటి రవికుమార్, సంగెపు మల్లేష్, దోర్నాల నరసింహ, మిర్యాల పురుషోత్తం, చోల్లేటి ద్రోణాచారి, సుంకరి యాదగిరి, సైదులు, రాజు, రహీం, చంద్రమౌళి, మహేష్, వెంకటేష్, జగన్నాథం, పాల్గొన్నారు.



బీఎంఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి కాపీలు దహనం

నవతెలంగాణ నకిరేకల్

బహుజన మహాసభ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆనాడు డిసెంబర్ 25 న అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని దహనం చేసిన స్ఫూర్తితో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మనుస్మృతి కాపీలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టుపల్లి కాశిరాం,,అఖిలభారతి యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుగుడు రవి యాదవ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య, కాటేపల్లి శ్రీరాములు, అంబేద్కర్ సంఘం నాయకులు జిల్లా గిరి ప్రసాద్, నకిరేకల్ పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు మేడిపల్లి సైదులు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

అంబేద్కర్‌ను అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. బుధశారం స్థానిక మేకల లింగయ్య భవనంలో ఆ సంఘం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో అవమానించేలా వ్యాఖ్యానించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. దేశ ప్రజలు జీవించడానికి కావలసి స్వేచ్ఛ, సమానత్వం ,సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం విలువలను అందించిన మహనీయులు అంబేద్కర్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పదే పదే స్మరించడం ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా దేశ ప్రజలకు తెలుపాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం అమిత్ షా కూడా తమ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని మర్చిపోవదని గుర్తు చేశారు .మూడోసారి బీజేపీ అధికారంలో వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద అంబేద్కర్ మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని దీన్ని ఉపసంహరించుకోకపోతే భారత దేశ ప్రజలందరూ నిరసనను బిజెపి నాయకులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు వడ్డగాని మహేష్ ,నాయకులు మహమ్మద్ యాకూబ్ ,జిట్టా సురేష్ ,జోకు గణేష్ ,పరమేష్, బూరుగు గోవి, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని తుంగతుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీపోతులూరీ వీరబ్రహమ్మేంద్ర స్వామి ఆలయం ముందు బుధవారం విగ్రహా, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటుక సైదిరెడ్డి, సతీష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

25వ వార్డులో 50 శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి



నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని 25 వ వార్డు సంతోష్ నగర్‌లో 50శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యిందని ఆవార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ సతీష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గత ఏడాది డిసెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల లిస్టును పరిశీలించేందుకు ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం వారు ఇంటింటికి తిరిగి అర్హుల జాబితా లో ఉన్న వారి దగ్గరికి వెళ్లి వారి వివరాలను తెలుసుకొని ఆన్లైన్లో నమోదు చేశారు. వారి వెంట కాలనీవాసులు పొదిళ్ల వినోద్, కేతావత్ భీమ్లానాయక్, సుదర్శన్, లక్ష్మి, దుర్గ, రమేష్, వెంకట్ రెడ్డి, ఓరుగంటి శివ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎలాంటి అనుమతుల్లేకుండా ట్రాక్టర్ నిర్వాహకులు ఇసుకను అక్రమంగా తరలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రామ్మూర్తి హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా తాటి కోలు వాగు నుంచి మూడు ట్రాక్టర్లలో ఇసుకను నింపుకొని కొండమల్లేపల్లికి వస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలోదేవరకొండ రోడ్ లో మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. డ్రైవర్లు వంకునావత్ రాంబాబు, ఇస్లావత్ జీవన్, ఇస్లావత్ హనుమంతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ట్రాక్టర్ నిర్వాహకులు హనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు





నవతెలంగాణ-మిర్యాలగూడ

క్రిస్తవల పర్వదినమైన క్రిస్మస్ వేడుకలను బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఆయా మండలాలతోపాటు మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో క్రిస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాపపరిహారార్థం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఒకరిపై మరొకరు ప్రేమ చూపుతూ జీవించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, స్కైలాబ్‌నాయక్, మహబూబ్‌అలీ, గాజుల శ్రీను, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ వేడుకలను మిర్యాలగూడలోని విశ్వాస పరిచర్య హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థనా మందిరంలో సామాజికవేత్త పాస్టర్ ధీరావత్ హన్యా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని, ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అనంతరం వెయ్యి మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు, పెద్దలు పాల్గొన్నారు.

పేద క్రైస్తవులకు దుప్పట్లు పంపిణీ

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని చర్చి రోడ్డులో వెంకటస్వామి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద క్రైస్తవులకు విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ జి.శ్రీనివాసరెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోడిరెక్క శౌరి, రాజేందర్, రవి, నూతన కుమార్, నూనె రాజారత్నం, ఇంద్ర కుమార్, కిరణ్ కుమార్, ఇళయరాజా తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ :ఏసుప్రభువును ఆశయాలను, ఆలోచనలను పాటించడమే నిజమైన ఆరాధనని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా,నాగార్జున సాగర్ నియోజకవర్గం ,తిరుమలగిరి సాగర్ మండలంలోని శ్రీరాంపల్లి గ్రామంలో ప్రొఫెసర్. యం. మాల్యాద్రి (గిడియన్)స్థాపించిన నూతన చర్చి ,హ్యాపి వృద్ధాశ్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుప్రభువు చూపించిన మార్గంలో ఈ ప్రపంచం నడవాలన్నారు, ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ గిడియన్ ,కాంగ్రెస్ నాయకులు ముని నాయక్, కొర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రతి ఒక్కరూ శాంతి సమాధానం కలిగి ఉండాలని బాప్టిస్ట్ చర్చ్, దేవరకొండ పాస్టర్ ఫెలోషిప్ సీనియర్ పాస్టర్ కర్నాటి దేవదాస్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని ప్రశాంతపురి తండా, చింతపల్లిలో ,మండలంలోని అన్ని చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని వారి బోధలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారన్నారు. అనంతరం చిన్నారులతో ఏసుక్రీస్తు జనన విధాన్ని చిన్నారులతో ఆటపాటలతో అలరించారు. కేక్ కట్ చేసి వృద్ధులు, వితంతుల వికలాంగులకు, పండ్లను పంపిణీ చేశారు. సంఘ పెద్దజెల్లా నరసింహ గౌడ్, సరోజ, కర్నాటి. కృష్ణ కాంత్, చిన్నారి, బెంజమిన్, శాంతా, జయమ్మ, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఎక్స్ రోడ్‌లో ఉన్నటువంటి సెంట్ మేరీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్ మేరీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జహంగీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి సమాధానం, అలవర్చుకోవాలని, చెడుకు దూరంగా ఉండాలని వారు అన్నారు. స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులు తెలుపు రంగు అంగీలతో ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

నకిరేకల్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నకిరేకల్ నియోజకవర్గ సోదరీ సోదరీమణులకు, చిన్నారులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నకిరేకల్ మండలంలోని నెల్లిబండ గ్రామంలో పాస్టర్ జిల్లా శాంతికుమార్ ఆధ్వర్యములో స్థానిక చర్చిలో క్రీస్తు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రీస్తు జీవితంలోని అంశాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

కరుణానంద అచల గురు మందిరంలో కరుణానంద పాపయ్య పీఠాధిపతి అచల సద్గురు శ్రీ పూర్ణానంద మాతాజీ శిష్య బృందాలతో బుధవారం ఆరాధన మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు మందిర నిర్వాహకులు మదు సూధన్, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మీ, నిర్మల, ప్రభావతి, పుష్ప, సోమనాదం , శివకోటి, గాంధీ పాల్గొన్నారు.





మురుగునీటిని తొలగించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఒకటో వార్డు ప్రజలు మురుగు నీరు రోడ్డుపైకి వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు తొలగించాలని బుధవారం కోరారు. మురుగునీరు దుర్వాసన వెదజల్లుతుందని తెలుపుతున్నారు. దోమలు విపరీతంగా వస్తున్నాయని విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. అధికారులు స్పందించి మరుగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మద్దిరాల

ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాడోజువాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తునికి బద్రి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తాందారి ప్రతాప్‌గౌడ్, నాగరాజు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు మహేష్, వెంకన్న, రాములు తదితరులు ఉన్నారు.

ప్రశ్నార్థకంగా మారిన శ్రీరాంసాగర్ నీటిపారుదల

- శ్రీరాంసాగర్ జలాలు మోతే మండలానికి వర ప్రసాదం
- తూముల గేట్లు విరిగి వృథాగా పోతున్న జలాలు
- క్రమబద్ధీకరణ కరువు

నవతెలంగాణ-మోతే

కరువు మండలాలకు శ్రీరామ్ సాగర్ జలాలు వరప్రసాదం. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి హయములో 91 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయన్న వాగు నుండి సూర్యాపేట జిల్లా లోని ఆరు మండలాలను తాకుతూ శ్రీరాంసాగర్ కాలువ తవ్వించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాలో జలాలు రప్పించింది. మోతే మండలానికి వచ్చేవరకు శ్రీరాంసాగర్ జలాల సమస్య ప్రశ్నార్థకంగా మారిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మండలంలో 26,808 ఎకరాలకు నీరందాలి. కానీ 24 వేల ఎకరాలకు జలాలు అందుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అందులో వాస్తవం లేదని రైతులు చెప్తున్నారు. గతంలో ఈ మండలంలో చిరుధాన్యాలు కంది, పెసర, ఉలువలు, బొబ్బర్లు వంటి పంటలు పండించేవారు. శ్రీరామ జలాలకు ఆశపడి రైతులు మెట్ట పంటలు వదిలి మాగాని పంటలు పండిస్తున్నారు. ప్రస్తుతం రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా జలాలు ప్రవహిస్తున్నాయని రైతులు చెప్తున్నారు. ఆ శాఖ అధికారుల అశ్రద్ధ వల్లఈ ప్రాంత రైతులకు సూర్యాపేట మండలం దాసు





తండా వద్ద ,ఆత్మకూర్ ఎస్ మండలం బొప్పారం శెట్టి గూడెం వద్ద నీటి జగడం జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు మొత్తుకుంటున్నారు. 22 ఎల్ కాల్వ మోతె మండలానికి బొప్పారం, శెట్టి గూడెం నుండి రావి పహాడ్ ,సర్వారం ,బురకచర్ల గోల్ తండా ,కరక్కాయల గూడెం ,అన్నారి గూడెం గ్రామాల రైతుల పంటలకు జలాలు అందాల్సి ఉంది. 22 కాలువ ద్వారా 18,200 ఎకరాలకు జలాలు అందుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అధికారులు చెప్పే దాంట్లో వాస్తవం లేదని రైతులు అంటున్నారు. మోతె మండలం 36 ఎల్ కాల్వ ద్వారా 8,700 ఎకరాలకు సప్లై అవుతున్నాయి. ఈ కాలువ కింద బళ్ళు తండా ,లాల్ తండా ,రాఘవపురం, సిరికొండ ,బిక్య తండా ,మోతే ,ఉషాన బాధ వ,మామిళ్లగూడెం ,తుమ్మల పెళ్లి రైతుల ప ం ట పొలాలకు జలాలు సరపర అవుతాయి. రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ సమీపంలో ఉన్న సూర్యాపేట ఖమ్మం రహదారి మార్గంలో ఉన్న వంతెన వరకే నీళ్లు వస్తాయని మోతే, ఉషానబాధ, మామిళ్లగూడెం ,తుమ్మలపల్లి నడిగూడెం ,మునగాల మండలాల రైతులకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .

వృథాగా పోతున్న నీళ్లు

30 తూముల గేట్లకు తలుపులు విరిగి నీళ్ల వృథాగా పోతున్న పట్టించుకున్నా అధికారులు లేరని విమర్శలు వెలువెత్తుతున్నాయి. అందులో చాలా రోజుల నుండి పూడిక తీయక తుమ్మ ,యాప, తాటి ,మోదుగు చెట్లు ప్రవాహానికి అడ్డంగా ఉన్నా అధికారులు తొలగించడంలో అశ్రద్ధ చూపుతున్నారని విమర్శలు వస్తున్నాయి. శ్రీరామ్ సాగర్ జలాల ద్వారానైనా సక్రమంగా నీళ్లు ఇవ్వాలని లేనియెడల పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మోతె మండల గ్రామాలకు పాలేరు జలాలు తాగునీరుకు సాగునీరుకు సప్లై చేయాలని రైతులు, సీపీఐ(ఎం) నాయకులు అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు .గత సోమవారం కలెక్టరేట్లో గోల్ తండా గ్రామానికి చెందిన రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత ప్రభుత్వమైన అధి కారులు అప్రమత్తం చేసి రైతుల పంటలకు మేలు చేయాలని అన్నదాతలు ప్రజా సంఘాల నాయకులు నీటిపారుదలపై అవగాహన ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.



మా భూములకు నీరందడంలేదు : రైతులు

ఆరేండ్ల నుండి శ్రీ రామ్ సాగర్ నీళ్ల కాలువ ద్వారా మా భూముల వరకు చేరలేదు. నాకు ఆరెకరాల భూమి ఉందని రైతు మున్నా వెంకన్న చెప్పాడు. రాత్రికి పగలు నీటి కోసం కావలి కాసిన శ్రీరాంసాగర్ కాలువలు నీరు రావటం లేదని గోల్తాండ రైతులు ధరావత్ కురువ నాగు నాయక్ రవి జలాలు రాక ఆశపడి వేసిన పంటలు ఆవిరైతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నీటిపారుదల దీఈ రమేష్ వివరణ

ఈసారి మో తే మండలము చివరి భూములైన మోతే హుషానాబాదా మామిళ్లగూడెం తుమ్మలపల్లి గ్రామాల ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తామని అదేవిధంగా నడిగూడెం మునగాల మండలాలకు అందిస్తామని చెప్పారు.

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయం



- అన్ని మతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసిఆర్‌దే
- మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని నిర్మల మాతా, సిల్వి సిలోయం , గ్రేస్ , మన్నా , సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసిఆర్ దే అని కొనియాడారు. గత పదేండ్లు గా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహేజీబ్ లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పి మాజీ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు ఉప్పల ఆనంద్, మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, గండూరి కృపాకర్,నెమ్మది బిక్షం, జీడి బిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చివ్వెంల : యేసు క్రీస్తు బోధనలు సమాజ శ్రేయస్సుకు



చివ్వెంల...

ఎంతో ఉపయోగ కరమని ఆయన చూపిన ప్రేమ కరుణ దయ అనే మార్గంలో మనం అంతా నడిచి సోదరభావంతో ఒకరిని ఒకరు గౌరవిస్తూ ముందుకు సాగాలని డీఎస్పీ రవి అన్నారు. మండల కేంద్రంలోని మన్నా చర్చి, ఖాసీంపేటలోని బేతెస్తా ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. అనంతరం గ్రామస్తులకు దుస్తులు పంపిణీ చేశారు. చివ్వెంల మన్నా చర్చిలో విన్ని, బెన్ని ఆధ్వర్యంలో సంగీత పరిచర్య నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ కాపరులు దుర్గం ప్రభాకర్, సామ్యేల్ ఎస్తేర్ రాణి, తీతు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లోని చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు .క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి ఆశీర్వాదంతో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వేణరెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్కిలం రాజేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి, మండల కాంగ్రెస్



మద్దిరాల...

పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, బరపటి ఉపేందర్, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోనూ ,మండలపరిధిలోని



అర్వపల్లి...

చర్చిల్లో ఏస్తుక్రీస్తుజన్మదిన వేడుకలు నిర్వహించారు. నెంట్ గ్రేస్ చర్చ్ అడివెముల ఎక్స్ రోడ్డు క్రీస్తు జన్మదిన వేడుకులను నిర్వహించి కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్ పాస్టర్లు లూకా పాస్టర్, పృధ్వి అజయ్ పాల్, దేవదాస్, శ్రీను, అజయ్ పాల్ శాస్త్రి, దుర్గాప్రసాద్, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని నయన నగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వేడుకలకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చిని సర్వాంగ సుందరంగా



కోదాడరూరల్...

అలంకరించారు. భక్తి పాటలు చిన్నపిల్లల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లంకెల రమాదేవి నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ క్రిస్టియన్ కో ఆప్షన్ వంటెపాక జానకిఏసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి కొండ కోటయ్య, గిరిజన ఉపాధ్యాయ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు జగ్గు నాయక్, హెడ్‌కానిస్టేబుల్ జాన్, సోంపంగునాగేశ్వరరావు, రామకృష్ణ,విజయానంద్, మోజెస్ ,రాంబాబు, ద్రాక్షావల్లి ,సునీత ,తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ హైస్కూల్‌లో కిస్మస్ వేడుకలు

మునగాల: మండల కేంద్రంలోని ట్రినిటి హైస్కూల్‌లో కిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జానికి వనజ, ప్రిన్సిపాల్ జాకబ్‌రాజ్‌తో కలిసి యోసు క్రీస్తు ప్రార్థనలు చేసి మాట్లాడారు.ఏసుక్రీస్తు ప్రేమకు ప్రతి రూపమన్నారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నరసయ్యయాదవ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు



- మార్కెట్ కమిటీ చైర్మెన్ గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించిన అన్నారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరబోయిన నరసయ్య యాదవ్ మృతి పార్టీకి తీరని లోటని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నరసయ్య యాదవ్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉప్పుల యాదయ్య, వీరబోయిన రమేష్,వీరబోయిన చంద్రయ్య, జటంగి సౌనయ్య జిల్లా నాయకులు దరిపల్లి వీరయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సైదులు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన జననాయకుడు శ్రీకాంత్‌రాజ్



- ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి

నిత్యం జనంలో ఉంటూ,కష్టాల్లో తోడుగా ఉండే ప్రజల మనిషి,తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాణి శ్రీకాంత్ రాజ్ అని ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జయపాల్ నాయక్ అన్నారు.బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి మాట్లాడారు.పల్లె తల్లి ఒడిలో పెరిగి, ప్రజల మనసు గెలిచి,ప్రజల గుండెల్లో నిలిచిన జననాయకుడు శ్రీకాంత్ రాజ్ అన్నారు.శ్రీకాంత్ రాజ్ ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల మధ్య ఉంటున్న నాయకుడు అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల నేస్తం,ఆపద అనే వారికి ఆపన్న హస్తం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ అనేది జగమెరిగిన సత్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు,సూర్యాపేట జిల్లా నాయకులు అభిలాష్, సూర్యాపేట జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్,తుంగతుర్తి మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు వీరా నాయక్,ధారాసింగ్,సూర్యాపేట జిల్లా నాయకులు బద్రి,మధు, మద్దిరాల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సుమన్ నాయక్,ఉల్లెందుల వెంకన్న, జయరాం నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు శ్రీకాంత్ రాజు 45వ జన్మదిన వేడుకలను తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా నాయకులు మొగిలి ప్రసాద్ ముదిరాజ్, సంకేపల్లి దామోదర్ రెడ్డి, మొగిలి సుధాకర్, రవి, చిరంజీవి నాయక్, చక్రి, సత్య నారాయణ, సురేష్, నవీన్, అశోక్, రాకేష్ ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సారా ,బెల్లం, పటిక పట్టివేత



నవతెలంగాణ-మద్దిరాల

అక్రమంగా ఇంట్లో నిలువ ఉంచిన సారా బెల్లం, పటికను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని గుట్టకాడి తండాలో చోటు చేసుకుంది. ఎస్సై వీరన్న తెలిపిన వివరాల ప్రకారం ...గుట్ట కాటి తండా ఆవాస ప్రాంతమైన సేట్ రాం తండాకు కొర్ర శ్రీను ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన క్వింటా బెల్లం, 5 కేజీల పటికను విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నామని, అదే తండకు చెందిన నేనావత్ దుర్గమ్మ అక్రమంగా సారాను విక్రయిస్తుండగా ఆమె వద్ద 10 లీటర్ల సారను పట్టుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత నాటుసారా నల్ల బెల్లం పటిక అమ్మినట్లయితే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు వారితో పాటు పోలీస్ సిబ్బంది చందు మీరా తదితరులు ఉన్నారు.

ఆలోచన ఫౌండేషన్ సేవలు అభినందనీయం



- డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

క్రీస్తు శాంతి సందేశం సర్వమాన వాళికి అనుసర ణీయమని,ఆలోచన ఫౌండేషన్ సేవలు అభినంద నీయమని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం వేడుకలను పురస్కరించుకొని చిలుకూరు మండలకేంద్రంలో ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుకూరు మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు.అనంతరం మాట్లాడుతూ..ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్పగుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీ కళాశాల చైర్మెన్ ముత్తినేని సైదేశ్వర రావు, ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ మొలుగూరి నాగరాజు రత్నకుమారి, సీనియర్ జర్నలిస్టు సోమపంగు గణేష్, పాస్టర్స్ జేమ్స్ ఆనంద్అనోక్, గ్రామపెద్దలు అంబటిసైదిరెడ్డి, గట్టు వీరయ్య, మైలారిశెట్టి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాను వెంటనే అందించాలి

నవతెలంగాణ-మునగాల

రైతాంగానికి వెంటనే రైతు భరోసా అందించే విధంగా చర్యలు చేపట్టాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెట్టుబడి సహాయం కింద రైతులకు అందించే రైతు భరోసాలో జాప్యం తగదన్నారు.ఈ యాసంగి లో పెట్టుబడుల కోసం రైతులు తిప్పలు పడుతున్నారని చెప్పారు.పంటలు సాగయ్యే ప్రతి ఎకరానికి రూ.7500 రైతుబంధు ఇవ్వాలని సూచించారు.ఇంకా ఎన్నికల హామీలో భాగంగా కౌలు రైతులకు కూడా అంతే మొత్తాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ రాము తెలిపారు. బుధవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు 35, ఆటోలు 33 పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలతో పాటు సంబంధిత పత్రాలు నెంబర్ ప్లేట్లు కన్ఫామ్ గా ఉండాలని లేని పక్షంలో వాహనాలు సీజ్ చేయటం జరుగుతుందన్నారు. ఆటోలలో పరిమితి మించి వాహనాలు నడపొద్దని సౌండ్ సౌండ్ సిస్టం ఉండొద్దని అన్నారు. ఆయన వెంట పట్టణ ఎస్సై సైదులు, ఏఎస్ఐలు రమేష్, కేపీ చారి, హెడ్ కానిస్టేబుల్ మండవ హుస్సేన్ గౌడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం

- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం స్థానిక 35వ వార్డులోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పట్టణంలో 125 ఏండ్ల చరిత్ర కలిగిన సెంటినరి బాప్టిస్ట్ చర్చికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ తరఫున త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సెంటినరి బాప్టిస్ చర్చ్ నందు జరిగిన



క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. సుదీర్ఘ కాలం నుండి చర్చినందు పాస్టర్ గా పనిచేస్తున్న ప్రభుదాస్ కు అభినందనలు తెలిపారు. దళిత క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ఎం ప్రభుదాస్, 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య - కరుణాకర్ , చర్చి కమిటీ అధ్యక్షులు జాన్ సుమిత్ర, మత్రి నెహెమ్యా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ షఫీ ఉల్ల, ఫారూక్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసు ప్రభువు బోధనలు మానవాళి మనుగడకు మార్గనిర్దేశం

- పబ్లిక్ క్లబ్ కార్యదర్శి వేనారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కోసం పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం పట్టణంలోని వివిధ చర్చిలలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా ఆనంద కాంతులు వెల్లివిరియాలని కోరారు. క్రీస్తు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి



మార్గంలో పయనించాలని పేర్కొన్నారు. నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ క్రైస్తవ, సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

పుట్టగూడెం అంగన్వాడీ టీచర్ సస్పెండ్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలోని అంగన్వాడీ టీచర్ షహనాజిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం ఐసీడీఎస్ అధికారులు వివరాలు చెప్పారు. బాలామృతం పక్క దోవ పట్టిందని నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేసినట్లు చెప్పారు జిల్లాలోని నాలుగు మండలాల్లో బాలామృతం అంగన్వాడీకేంద్రాల నుండి పక్కతోవ పట్టిందని ఎస్ఓటీ పోలీసులు నిర్ధారించినట్లు తెలిసింది.కల్తీ పాలవిక్రయ దందావిషయంలో ఎస్ఓటీ పోలీసులు ఆపరేషన్ సందర్భంగా మోత్కూరు కేంద్రంగా అంగన్వాడీకేంద్రాల నుండి బాలామృతం పక్కదారి పట్టినట్లు తెలిసింది. దీంతో రాజపేట మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఐసీడీఎస్ అధికారులు, ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక నిఘా తనిఖీలు చేయనున్నారు.

విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ బ్రోచర్‌ను నిర్వాహకులు కమలాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ ద్వారా లభించే సేవలని, విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.సెంటర్ నిర్వాహకులు కమలాకర్ మాట్లాడుతూ పదేండ్ల నుండి విద్యార్థులని పోటీ పరీక్షలకు నిష్ణాతులుగా తయారుచేసి బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నామన్నారు.తక్కువ ఫీజులతో కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నీలం పద్మ, గంధమల్ల అశోక్, ఎంఎ ఎజాస్, తుంగ కుమార్, దూసరి మురళీధర్, కుళ్ళ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



బిగ్‌టీవీ యజమాన్యంపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన బిగ్ టీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా కన్వీనర్ అధ్యక్షులు కొల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కిరణ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపాల్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



14 కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

14కిలోలగంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం చోటుచేసుకుంది.బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ముగ్గురు అనుమానితులు చెల్లూరి నాగవెంకట కృష్ణవేణి అలియాస్ దేవిశ్రీదేవి అడ్డూరి ప్రసాద్ కిమిడి ప్రశాంత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా నివాసి ముగ్గురు కలిసి అక్రమంగా రవాణా చేస్తున్నారు.మొత్తం14 కిలోల ఎండు గంజాయిని ఒక్కో పాకెట్‌లో 2 కిలోల చొప్పున ప్యాక్ చేసి ఎన్‌డిపిఎస్ కొనుగోలు చేశారు.ముత్తెంప్రసాద్ విశాఖపట్నం జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారు హైదరాబాద్‌లో త్రిభువన్ గోపాల్ రేవార్‌కు విక్రయించారు.దీంతో నిందితులను పట్టుకుని 14 కేజీల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం 4వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వల్లాల యాదగిరి కుటుంబాన్ని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బూడిద భిక్షమయ్యగౌడ్ బుధవారం పరామర్శించారు. ప్రగాఢసానుభూతి తెలియజేశారు.తక్షణసహాయంగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్ట మల్లేష్, చింతకింది మురళి, మధు, అంజన్‌కుమార్, సంతోష్, సత్తయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



అంబిటస్ స్కూల్‌లో కార్నివాల్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అంబిటస్‌స్కూల్‌లో మంగళవారం ఘనంగా కార్నివాల్ నిర్వహించారు.స్కూల్ చైర్మెన్ కుంచారం జైపాల్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఈ కార్నివాల్ ఈవెంట్‌ల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజ నాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి ఈవెంట్ లు దోహదపడతాయన్నారు.ఈ ఈవెంట్‌లో విద్యార్థులు ఫుడ్, హ్యాండ్ క్రాఫ్ట్,విజ్ఞాన శాస్త్రాలను ప్రదర్శించే అకాడమిక్ స్టాల్స్‌ను ఏర్పాటుచేసి వాటి గురించి చక్కగా వివరించా రన్నారు.ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా సృజనాత్మకతతో నిండాయన్నారు.డాన్స్ ఫ్లోర్, క్యాంపైర్ వంటివి కార్నివాల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మ్యాజికల్ డాన్స్‌ఫ్లోర్‌లో బ్రేక్‌డ్యాన్స్‌లో పాల్గొని విద్యార్థులు ఆనందంగా గడిపారన్నారు.ఈ గ్రాండ్ కార్నివాల్ కేవలం పండుగ వేడుక కంటే ఎక్కువగా కమ్యూనిటీ బాండింగ్,ఓవరాల్ డెవలప్‌మెంట్ విషయంలో విద్యార్థులకు అధికంగా ఉపయోగపడిందన్నారు.ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులను, ఈవెంట్ విజయవంతానికి కృషి చేసిన స్కూల్ సిబ్బందిని చైర్మెన్ జైపాల్‌రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రల పాలనగరం గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమాని కేస కిరణ్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్‌తో కలిసి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో జినుకల ప్రభాకర్, మాజీ సర్పంచ్ పూస బాలనరసింహ, జెల్ల వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, పబ్బు రమేష్, మల్లం మల్లయ్య, ఎండి రేహాన్, ఎండి అక్రమ్, కేసు సాయి, సుర్వి సతీష్, కేస సందీప్, పల్లపు రవి, వెంకట్, ఏటేల్లి పరమేష్ పాల్గొన్నారు.


అదేవిధంగా మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఇటీవల అనా రోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గ్రామ మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేశ్‌ను, కంబాలపల్లి యాదమ్మ కుటుంబాన్ని, నల్ల భాస్కర్, కనకబోయిన మమతల కుటుం బాలను ఎమ్మెల్యే వేముల వీరేశం ఇండ్లలోకి వెళ్లి పరా మర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, మాజీ సర్పంచ్ పూస బాలనర్సింహ, జెల్ల వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, మల్లం మల్లయ్య, పబ్బు రమేష్, ఎండి రేహాన్, ఎండి అక్రమ్, కేసు సాయి, సుర్వి సతీష్,కేససందీప్, పల్లపు రవి, వెంకట్, ఏటేల్లి పరమేష్ ఉన్నారు.

నలుగురు అంగన్వాడీ టీచర్ల సస్పెన్షన్

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రంలో సరి అయిన రికార్డులు మెయిటెనెన్స్ చేయకుండా ఉన్న నలుగురు అంగన్వాడీ టీచర్లను తాత్కాలికగా సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. వివరాలను పరిశీలిస్తే ..యదాద్రి భువనగిరి జిల్లాలో డిసెంబర్ 10వ తేదీన భువనగిరి పట్టణంలో పశువుల పాకలో బాలామృతం ఉన్నట్లు సమాచారం రాగా భువనగిరి ఎస్ఓటి పోలీసులు చీమల నరేశ్ యొక్క పశువుల పాక నుండి (9) బస్తాల బాలామృతం (180 కేజీలు) స్వాధీనం చేసుకున్నారు.చీమల నరేశ్‌ను విచారించగా బాలామృతం మోత్కూర్‌కు చెందిన బీసు ప్రశాంత్ (బాలామృతం పంపిణీదారుడు) దగ్గర తీసుకున్నట్లుగా పోలీసులకు తెలిపాడు. అనంతరం మోత్కూర్ పోలీసులు ప్రశాంత్ ఇంటి దగ్గరికి వెళ్ళి చూడగా ఇంటిలో 100 కేజీలు బాలామృతం, 48 లీటర్ల పాలు దొరికయని, ఈ విషయాన్ని ఎస్ఓటీ పోలీసులు జిల్లా సంక్షేమ



అధికారికి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి అ సమాచారాన్ని కలెక్టర్‌కు తెలపగా తదుపరి భువనగిరి ప్రాజెక్టు సీడీపీవో ఆ వ్యక్తులపై కేసు నమోదు చేయించారు. కేసు నమోదయిన ఇద్దరు వ్యక్తులను విచారించగా పట్టుబడిన బాలామృతం 4 అంగన్వాడీ కేంద్రాలైన ఆలేర్ ప్రాజెక్టుకు చెందిన 1)మంతపురి, 2) పుట్టగూడెం 3) యాదగిరిగుట్ట-III 4) మోత్కూర్ ప్రాజెక్ట్‌కు చెందిన మోత్కూర్-VIIవ అంగన్వాడీ కేంద్రాల సంబదించినదిగా విచారణలో తెలిపినారు. తదుపర్లి కలెక్టర్ ఆధేశాల మేరకు జిల్లా అదనపుకలెక్టర్ (స్థానిక సంస్థల) ఆధ్వర్యంలో ఎంక్వయిరీ నిర్వహించమని ఆదేశించగా సీడీపీవో మోత్కూర్, ఆలేర్ (4) అంగన్వాడీకేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించగా పోషకాహార పంపిణీలో విషయంలో లబ్దిదారులకు పోషకాహారం పంపిణీ జరకగకుండానే ఆన్లైన్ లో మాత్రము ఖర్చు చేసినట్లుగా చూపించడం జరిగిందని, కావున పోషకాహార ం పంపిణీలో అవకతవకలు జరిగినట్లుగా గమనించి, పై విచారణ నివేదికల ఆధారంగా, సంభందిత అంగన్వాడీ కేంద్రాల టీచర్లను తాత్కాలికముగా విధుల నుండి సస్పెండ్ చేస్తూ తదుపరి విచారణకు ఆదేశించారు.

బీసీలకు 60 శాతంలేదా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

స్థానికసంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుందని, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని, తమిళనాడు తరహాలో 60 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ అని లేదా కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం అమలు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయన బీఆర్ఎస్ నేతలు గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలతో కలిసి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వంద శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ అనేక మంది రైతులకు రుణమాఫీ అందక ఎదురుచూస్తున్న రైతుల డబ్బులు ఎవరి ఖాతాల్లో పడ్డాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పాలకులు నేడు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన తనకు గతంలో రేవంత్రెడ్డి ఇచ్చిన హామీలన్నీ గుర్తుకు వచ్చాయని, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేశామని చెబుతున్న ప్రభుత్వం గ్రామాల్లోని రైతులు తమకు రుణమాఫీ జరగలేదని చెబుతుంటే సంబంధిత రైతులకు చెందిన రుణమాఫీ డబ్బులు కాంగ్రెస్ నేతల ఖాతాల్లో పడ్డాయని విమర్శించారు. దేవాలయాలపై వివక్షత చూపకుండా ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు.గతంలో యాదగిరిగుట్టతో పాటు మహబూబ్నగర్లో లోని పలు దేవాలయాలకు టూరిజం అభివృద్ధి కోసం పలు ప్రాంతాల్లో నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని, పెండింగ్ పనులను ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సంధ్య థియేటర్ దగ్గర జరిగిన సంఘటన దురదృష్టకరమని, అటువంటి సంఘటనలు జరుగకుండా



చూసుకోవాలన్నారు.తెలంగాణలోని సినీతో పాటు ఇతర ఇండస్ట్రీలు తరలివెళ్లవని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్లే రియల్ వ్యాపారం పడిపోయిందని, రాబోయే రోజుల్లో కేసీఆర్ పరిపాలన వస్తుందని, అన్ని రకాల ఇండస్ట్రీకి పూర్తిస్థాయి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కర్రె వెంకటయ్య, గడ్డమీది రవీందర్, గుండు ముత్తయ్య, ఆరె శ్రీధర్, గడ్డం చంద్రం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుని మృతి

నవతెలంగాణ-మోటకొండూరు

ఆరెగూడెం గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు బోళ్ల గౌరయ్య బుధవారం మృతి చెందారు.మృతదేహాన్ని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారా యణరెడ్డి సందర్శించి ఎర్రజెండాకప్పి పూల మాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం మండల కార్యవర్గ సభ్యులు బోళ్ల శ్రీనివాస్, నల్లప్రదీప్‌రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల కర్ణాకర్, మారబోయిన నాగరాజు, మారబోయిన రాజు, బొలగాని అశోక్,మారబోయిన నరసింహులు, మారబోయిన జహంగీర్, జివిలికపల్లి గణేష్,గట్టి కొప్పుల శ్రీధర్,పేరబోయిన రవి,ఎండి.గున్నీ, మారబోయిన దేవరాజు, భిక్షపతి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మచైర్మెన్ కుమారుడు, కూతురు వస్త్రాలంకరణ వేడుకల్లో గొంగిడి సునీత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం లోని నెమిలలో బీఆర్ఎస్ మండల నాయకుడు ఆత్మ డివిజన్ చైర్మెన్ మేక వెంకటేశ్వర్‌రెడ్డి కూతురు సారీ ఫంక్షన్ వేడుకల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ మదర్‌డెయిరీ డైరెక్టర్ వెంకట్రాంరెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్,రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిదె వీరేశం, చింతలరాజు, మోత్కుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం భువనగిరి పట్టణంలోని గాస్పెల్, మన్నా, సిఎస్ఐ, బాప్టిస్ట్ చర్చిలలో క్రిస్మస్ వేడుకలలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రైస్తవ సోదర సోదరీమణులు జరుపుకునే పెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి అవేస్ చిస్తీ భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ నాయకులు బిసుకుంట్ల సత్యనారాయణ, బట్టు ప్రేమ్ కుమార్, పిట్టల బాలరాజ్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని డీవైఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పలు చర్చిలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి సలీం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు. అనంతరం చర్చి పాస్టర్ సుదర్శన్, రెడ్‌క్రాస్ డైరెక్టర్ హమీద్‌తో కలిసి జ్యోతి ప్రజ్వాలనను ప్రారంభించారు. క్రిస్మస్‌కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ప్రజలంతా శాంతితో జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రియాజ్, సాజిద్ సోహేల్, నేహాల్, పయాజ్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా భువనగిరి పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక బెలివర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ పచ్చళ్ళ హేమలత జగన్,టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ రఫీ ఉద్దీన్ గోరీ (తాహెర్), మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషా ముత్తు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి బాలయ్య, నక్కల ఆదినారాయణ, హీరోకార్ శ్రీనివాస్, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి పాండు, ములుగు లక్ష్మయ్య, మైనార్టీ నాయకుడు జలీల్, కరీంలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో కొలనుపాకరోడ్డు, అంబేద్కర్ నగర్, కమ్మగూడెం, కాటమయ్య నగర్ చర్చిలలో, మండలంలోని కొలనుపాక, తూర్పుగూడెం, శారాజీపేట, గుండ్లగూడెం, సాయి గూడెం, బహదూర్‌పేట, గొలనుకొండ, కొల్లూరు, పటేల్‌గూడెం, శ్రీనివాసపురం, రాఘవాపురం, మంతపురి గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు.కేక్ కట్ చేసి క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు.

ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఆ పార్టీ సభ్యులు కేక్ కట్ చేసి నిర్వహించారు. మిఠాయిలు పంచుకున్నారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజాజ్, సాగర్‌రెడ్డి, సాయిబాబా, జాయిన్దిన్ , శ్రీనివాస్,లోకేష్, సతీష్ కుమార్, భాస్కర్, జ్ఞానేందర్, నర్సింహులు,సంతోష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో బాప్టిష్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందనపల్లిలో రెవరెండ్జి ఉదయ భాస్కర్, క్రిస్మస్ కేకును కట్ చేసి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం రెవరెండ్ జి.ఉదయభాస్కర్, పేదవాళ్లకు, వృద్ధులకు, వితంతువులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.



ఆలేరులో..

వలిగొండరూరల్ : మండలంలోని వివిధ గ్రామాలలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్టియన్ సోదరులు చర్చిలలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వలిగొండ, కమ్మగూడెం చర్చిలలో పాల్గొని కేకులు కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, బెలిద నాగేశ్వర్, చెరకు శివయ్య, కొండూరు భాస్కర్, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండలకేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జన్నాయికోడె నగేష్ బీసు చందర్‌గౌడ్,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, అఖిలపక్ష నాయకులు తండ శ్రీశైలంగౌడ్, కోరె భిక్షపతి, ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ప్రేయర్ పవర్ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్, చర్చి పాస్టర్ పిల్లి సుందర్ శ్రీకళ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ,భక్తి శ్రద్ధలతో క్రీస్తును ఆరాధించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లి సంతోష్ జ్ఞాపకార్థంగా సంతోష్ సోదరినులు ఎస్తేర్ రాణి, రోజ్లిన్ చేతులు మీదుగా సంఘ సభ్యులకు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొండాపేట మాజీ సర్పంచ్ జెలిగాల కుమారస్వామి, పిల్లి గంగయ్య, సంఘ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో..



రామన్నపేటలో..

మోత్కూర్: మున్సిపలికేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కార్మెల్ బాప్టిస్ట్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మెల్ బాప్టిస్ట్‌చర్చ్ నిర్వహించిన ఆరాధనలో పాస్టర్ పరంజ్యోతి, మాట్లాడుతూ మానవుడు ఎలా బతకాలని, మానవుడి కొరకు ఏస్తు క్రీస్తు ప్రభువు చనిపోయి. తిరిగి, లేచాడని బోధించారు.ఈ కార్యక్రమంలో చింత డేవిడ్‌ప్రసాద్, చెడిపల్లి రామనర్సయ్య, పేతురు, చెడిపల్లి యాదగిరి, సంగిచెట్టి విజయ్‌కుమార్, సంగిచెట్టి ప్రశాంత్, కూరెళ్ల దాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: రాజాపేట మండలం, కాల్వపల్లి గ్రామంలో కల్వరి చర్చిలో ఎంఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి, ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సంఘ సేవకులను శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్టమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పాస్టర్ ఇంజస్వామి,ఎమ్మెస్‌ఎఫ్ ఆలేరు నియోజకవర్గ నాయకులు కోయ బాలరాజ్ మాదిగ, మంద భానుమాదిగ, ఇంజ నరేష్ మాదిగ, ఇంజ రాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మండలంలోని పల్లివాడ గ్రామంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ విద్యాసాగర్, నిర్వాహకులు దొడ్డి జాకోబ్, బందెల రవి, కట్ట ప్రభాకర్, బాదే బిక్షం, బాదే శ్రీనివాస్, పెరమళ్ళయాదయ్య, అప్పంసురేందర్, పెరమాళ్ళబాబు, బందెల శ్రీనివాస్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.మండలంలోని ఎన్నారం గ్రామ చర్చి బెతస్థ గాస్పల్ మినిస్ట్రీ నందన క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్‌ప్రసాద్, డానియల్, సంఘ సభ్యులు రాంబాబు, గణేష్, మత్తయి, నత్తనేలు, నర్సింహ పాల్గొన్నారు.

మనుషులంతా సోదరభావంతో మెలగాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మనుషులంతా సోదర భావంతో మెలగాలని , టి పీసీసీ ,రాష్ట్ర కార్యదర్శి, జనగామ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో బుధవారం అర్పిత నర్సింగ్ హోమ్ , ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రభాకర్ తో కలిసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు శాంతి కామికూడని తెలిపారు.డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మనిషి,మనిషిగా ఒకరు నొకరు తోడబుట్టిన వారిగా గౌరవించుకోవాలని చెప్పారు. తోటి వారికి సహాయం చేస్తూ మానవసేవే మాధవసేవగా పరిగణించాలన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ విజయ్ కుమార్, అదృష్ట రావు, తూర్పాటి అబ్బులు, ఎగిడి మల్లయ్య ,పాస్టర్, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నృసింహుని నిత్య కల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రంలో బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కల్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజినేయచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో దంపతులు యుగంధర్ కల్యాణి,చలపతిరావు అంజమ్మ, రాఘవేంద్రరావు శ్రీలక్ష్మి, రాజారావు సంయుక్త నారాయణ రజిని, శేష రంగనాథ్ భార్గవి, రమేష్, సునీత, సురేష్‌బాబు, లలితలు పాల్గొన్నారు.



ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.క్రిస్మస్ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న చర్చి, సెంటేనరీ బిషప్ చర్చిలో, అలాగే క్లాక్ టవర్ వద్ద ఉన్న చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు నిర్వహించుకుంటున్న క్రిస్మస్ కు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే హింసకుతావులేదని శాంతి, ప్రేమ మాత్రమే ఉంటుందని అన్నారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను మంత్రి ప్రారంభించారు ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చర్చి ఫాదర్ జోసెఫ్ రెడ్డి, బిషప్, తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి దేవస్థానానికి ..
మదర్‌డెయిరీ నెయ్యి ,పాలు సరఫరా చేయాలి

నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానానికి అవసరమైన నెయ్యి, పాలు మదర్‌డెయిరీ నుండి అందించాలని సీఎం పీఆర్‌ఓ వెమిడి నరేందర్‌రెడ్డిని బుధవారం కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ,మదర్‌డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు కోరారు.ఈ విషయంపై వెమిడి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి మదర్ డెయిరీ నుండి పాలు,నెయ్యి సరఫరా అయ్యేట్లుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, మందడి ప్రభాకర్‌రెడ్డి, కల్లేపల్లినర్సింహులు, నర్సిములు తదితరులు ఉన్నారు. మదర్‌డెయిరీ పరిస్థితులను సీఎం పీఆర్‌ఓకు వివరించారు. మదర్‌డెయిరీ సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తానని పీఆర్‌ఓ చెప్పారు.



దేశంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే



- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి
- తుమ్మడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన

నవతెలంగాణ-నిడమనూరు

దేశం లో రైతులకి ఏ ప్రభుత్వం చేయని విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే నని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని తుమ్మడం గ్రామం లో రూ. 20లక్షల వ్యయం తో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకుముందు గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అదికారం లోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పం తో ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సంక్రాతి నుండి ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు అందించనున్నట్లు తెలిపారు. రైతు పక్షపాతి ప్రభుత్వం గా కాంగ్రెస్ పార్టీ చిర స్థాయిలో ఉంటుందని రెండు లక్షల లోపు రుణమాఫీ కాలేని రైతులకు సాంకేతిక సమస్యలతో కాలేదని త్వరలో పూర్తి స్థాయి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందించి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి, యూత్ రాష్ట్ర కార్యదర్శి యడవల్లి వల్లబ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, డెలిగేట్ సభ్యులు ముంగి శివమరయ్య, మాజీ యూత్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పెదమాము యాదయ్య, విశ్వనాదుల రమేష్, కందుకూరి బాబు, గంగుల శ్రీను, దిండిగళ్ళ సైదులు,బుర్రి వెంకన్న, గోగుల ఎల్లేష్, మండల వైద్యాధికారి అరవింద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లింగయ్య, బిల్డింగ్ కంట్రాక్టర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డితో కొట్లాడి ఆరోగ్య శ్రీ సృష్టించిది మందకృష్ణే



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

చిన్నపిల్లల గుండె జబ్బుల కోసం అప్పుడున్న మాజీ సీఎం రాజశేఖరరెడ్డితో కొట్లాడి ఆరోగ్య శ్రీ సృష్టించిది మందకృష్ణ మాదిగనే అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ అన్నారు. బుధవారం, యాదగిరి గుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లక్ష్మి నారాయణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాలను జనాభా నిష్పత్తి ప్రకారంగా ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలన్నారు.30 ఏండ్ల నుండి పోరాడుతున్నారన్నారు. మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమలతో సబ్బండవర్గాల ప్రజలకోసం వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ సాధించిపెట్టిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. జనవరి నెలలో జరిగే హైదరాబాద్‌లో వెయ్యిగొంతులు లక్షల డప్పులు భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. అన్ని గ్రామాలలో నూతన కమిటీలను వేస్తున్నామన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బొల్లారం నగేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా బొల్లారం యాకుబ్‌మాదిగ, ప్రధానకార్యదర్శిగా బొల్లారం మనోహర్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బొల్లారం నవీన్‌మాదిగలను నియమించారు.ఈ కార్యక్రమంలో మాటూరి మనోజ్ మాదిగ, బొల్లారం నాగరాజుమాదిగ, మేకల మధుమాదిగ, మైనారిటీ నాయకులు ఎండి జహంగీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ గురుస్వామికి స్వాగతం పలికిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి శ్రీ బాలకృష్ణ గురు స్వామి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోమహా పాదయాత్రలో భాగంగా బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చేరుకున్నారు.దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు 6,900 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ ఈరోజు చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి గోమాతతో వచ్చారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాలకృష్ణ గురుస్వామికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి దేవాలయకమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి,రాపోలు విగ్నేష్ గురుస్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డిగురుస్వామి, కోశాధికారి అంతటిరాము గురుస్వామి,పెద్దగోని రమేష్‌గౌడ్ స్వామి,గోమహా పాదయాత్రకు మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, సుర్వి నర్సింహాగౌడ్, మోగదాల రమేష్‌గౌడ్,బొడిగె బాలకృష్ణగౌడ్, చెరుకు లింగస్వామిగౌడ్, ముత్యాల భూపాల్‌రెడ్డి, రామనగోని శంకర్,కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన మల్లమ్మఅనారోగ్యంతో మృతిచెందారు. కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మృతురాలు కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతిరాజు,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగులయాదగిరి, నాయకులు ఘనగాని మల్లేశం,మక్తలనర్సయ్య, నాగుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్

- సూర్యాపేట డీఎస్పీ రవి

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండగని డిఎస్పి రవి తెలిపారు. క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని బుధవారం స్థానిక ఖాసీంపేట బేతెస్త చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్ఞానం అంధకారం, అవివేకం, అనాలోచన ఇవన్నీ లోకంలో సంచరిస్తున్న సమయంలో, సమాజం అతలాకుతలం మవుతున్న సమయంలో దేవుడు మానవ శరీరధారియై ఈ లోకంలో సంచరించాడని తెలిపారు. క్రిస్మస్ సంబరం అనేది ఒక ప్రాంతం ఒక గ్రామం ఒక మండలం ఒక దేశానికి సంబంధించింది కాదని ప్రపంచవ్యాప్తంగా కుల మతాలకతీతంగా జరుపుకునే పండగ అని పేర్కొన్నారు. అలాంటి క్రీస్తు వేడుకల్లో మనం ఉండడం ఆనందదాయక మని తెలిపారు. క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అని పాఠం లలో చదువుకుంటామని, క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలం, క్రీస్తుపూర్వం అంటే క్రీస్తు పుట్టక మునుపని, ఇప్పుడు క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలంలో మనం ఉండడం ఆనందదాయకం గౌరవ ప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీమణి కవిత, బేటిష్ట మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబా, అనంతుల నాగరాజు, తప్పెట్ల తిరుపతి, మీసాల తీతు, బుడిగ నాగరాజు, ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్, రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి



యాదగిరిగుట్టలో..

నవతెలంగాణ-రాజపేట

మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బీహారి వాజ్‌పేయి 100వ జయంతి రాజపేట మండల కేంద్రంలో బీజేపీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. అనంతరం పట్టణంలో ఆస్పత్రిలలో మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్‌గౌడ్, ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్‌రెడ్డి, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, బెడిద కృష్ణ, మాజీ శంకర్, ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, కోయ ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, జన్నె సిద్ధులు, యువ మోర్చా అధ్యక్షులు మార్కశివ కోయ, మధు, రంగ కర్ణాకర్, ఐరన్ శ్రీధర్, బండి సిద్ధులు, శ్రీహరి కాజా, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి వినాయక చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో క్రమశిక్షణకు మారు పేరు అయినటువంటి భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి మహనీయులు స్ఫూర్తి ప్రదాత అన్నారు. అగ్రదేశాలు ఎన్ని అంక్షలు విధించినప్పటికీ అను పరీక్షలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా పట్టణాలు పల్లెలను కలుపుతూ వాణిజ్య పరంగా ముందుకు తీసుకెళ్లా రన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేం దర్‌గుప్తా, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్, వై.జయంతి, నీలం రమేష్, సుర్వి శ్రీనివాస్, రాళ్లబండి కృష్ణచారి, జనగాం కవితనర్సింహాచారి, డీఎల్ఎన్‌గౌడ్, భిక్షపతి, భాస్కర్, పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : భారతీయ జనతా పార్టీ ప్రథమ అధ్యక్షుడు, సుపరిపాలన యోధుడు,కవి,మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయి శత జయంతి ఉత్సవాలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భాజపా మున్సిపల్,మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి పట్టణ మండల భాజపా అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్ నాయకులు ముత్యాల భూపాలరెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశంగౌడ్, ఆలె చిరంజీవి, కైరంకొండ అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, మిరియాల రవి, కడవేరు పాండు, బడుగు కృష్ణ, బాతరాజు ప్రవీణ్, పొలమోని భాస్కర్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : వాజ్‌పేయి జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని బీజేపీ జిల్లా నాయకులు ధరణికోట నరసింహ అన్నారు. బుధవారం మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు, కొత్తపల్లి చంద్రశేఖర్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు నువ్వులవెంకటేష్, దూసరి సురేష్, నాయకులు జ్యోతుల మల్లేశం,గాదె శివప్రసాద్, బొంగు సాయిరాం, చెరుకుపల్లి మహేష్, బింగి గౌరీ ప్రసాద్, సంజయ్ పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం: మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, నాయకులు లోడి వెంకటయ్య,యాస వెంకట్‌రెడ్డి, యాస శ్రీనివాసరెడ్డి, సూర్య, రమేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయిని నేటి యువత ,రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమార్‌స్వామిగౌడ్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పెయ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య పౌరుని నుండి దేశ ప్రధానిగా ఎదిగి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు శేషత్వం అర్చన, రాజు, అమరేందర్ ,సారయ్య, కృష్ణమూర్తి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి, బుధవారం, 1981లో మాజీ ప్రధాని వాజ్పేయి 1981లో గ్రామపంచాయతీ భవనంప్రారంభోత్సవం చేశారు. గౌరాయపల్లి గ్రామ శాఖ తరపున వాజ్‌పేయి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యనారాయణ, బర్గే యాకూబ్, నల్ల పోషెట్టి, భోగ ఉదయ్ కుమార్, భోగ విష్ణు, భోగరాజు, నారా విజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజేపేయి శత జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్లో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం స్థానిక ఏరియా హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బండ మధుకర్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు పల్లపుదుర్గయ్య, సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు, బట్టే రమేష్, అజయ్, ఏనూతులసురేష్, సైదులు, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు..



భువనగిరిలో..

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల

నవతెలంగాణ-మోత్కూర్

బీఆర్ఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవ ఒసందర్భంగా కుటుంబ సమేతంగా మాజీ, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో చేసిన పోరాటాలను గుర్తుచేసారు. భువనగిరి జిల్లా రాజకీయాలపై కాసేపు చర్చించి.ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశత్వ విధానాలపట్ల ప్రజలకు మరియు రైతులకు అండగా ఉండాలని అవసరమైతే పోరాటాలు చేయటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.



శక్తివంతమైన మహిళ అహల్యా బాయి హోల్కర్

- పుస్తకావిష్కరణ చేసిన పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నర్సింహారావు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశచరిత్రలో లోకమాత "రాణి అహల్యాబాయి హెూల్కర్" ఒక శక్తివంతమైన మహిళామణి అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, మహా సహస్రావధాని, ప్రవచన కిరీటి, పద్మశ్రీ డా. గరికిపాటి నరసింహారావు అన్నారు. ఆదివారం ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో "అహల్యా బాయి హెూల్కర్" పుస్తకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ తన మామ మరియు భర్త మరణించినప్పటికినీ అత్యంత ధైర్య సాహసాలతో ఇండోర్ రాజ్యాన్ని పాలించిన ధీరవనిత అహల్యా బాయి అని, ప్రజల సమస్యలను అర్ధం చేసుకొని ప్రజానురంజకమైన పాలన ఆమె చేసిందని గరికపాటి కొనియాడారు. "అహల్యాబాయి త్రిశతాబ్ది జయంతి" ఉత్సవాలు జరుపడం హర్షనీయమని అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో "సామాజిక సమరసత వేదిక" నల్లగొండ విభాగ్ సహ సంయోజక్ బండిరాజుల శంకర్, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కొంతం వెంకటేశ్వర ప్రసాద్, కటకం నామ్ దేవ్, కటకం లక్ష్మణ్, కుండె మధు, పత్తి ఆదర్శ్, గంగదారి శివ శివ, అభిరాం తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రానికి చెందిన చేపూరి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.మండల కేంద్రంలో 1984-85ఎస్ఎస్‌సీ బ్యాచ్ వెంక టేశ్వర్లుతో పాటు చదువుకున్న మిత్రులు బుధవారం మృతుని కుటుం బానికి రూ.52 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏనుగు వెంకటనారాయణరెడ్డి, దంతూరి మల్లికార్జున్, మల్లం నరసయ్య, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల పద్మారెడ్డి, లోడి శ్రీను, గట్టు శ్రీను, కోల లక్ష్మయ్య, పంజాల స్వామి, లోడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



విద్యుద్ఘాతంతో రైతు మృతిచెందిన ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. అర్వపల్లి ఎస్ఐ సిహెచ్. బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... రామన్నగూడెం గ్రామానికి చెందిన గుడిపాటి వెంకన్న (44) ఉదయం సమయంలో బావి వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేయగా పనిచేయకపోవడంతో దగ్గర్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజు పోయిందని వెంకన్న గమనించి ఫీజు వేస్తుండగా విద్యుద్ఘాతానికి గురయ్యాడు. కుడివైపు శరీర భాగంపూర్తి కాలిపోవడంతో అతని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వెంకన్న చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందారు. మృతుని భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- కేతపల్లి



శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం మండలంలోని రాయపురం చర్చిలో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిట చైర్‌పర్సన్ గుత్తా మంజుల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

'బీసీలంతా ఏకంకండి'



నవతెలంగాణ-చింతపల్లి

బీసీలంతా ఏకం కావాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బీసీ యువజన సంఘం భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో బీసీ జనాభా ఇంతవరకు లెక్క తీయలేదని, నామమాత్రం లెక్కలు తీస్తున్నారన్నారు. హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారంలో భాగస్వామ్యం దిశగా, బీసీ లంతా ఒక్క తాటిపై ఉంటే మనల్ని మనమే పరిపాలించుకోవచ్చునన్నారు. రాష్ట్ర జనాభాలో 10 నుండి 15% ఉన్న జనాభా వారు రాష్ట్రాన్ని ఏలుతున్నారని వారు ఎద్దేవా చేశారు. అనంతరం మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన చిక్కొండ సాయిరాంను బీసీ పొలిటికల్ యువజన జేఏసీ దేవరకొండ అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చిక్కొండ సాయిరాంకు నియామక పత్రం అందజేశారు. చిక్కొండ సాయిరాం మాట్లాడుతూ బీసీ పొలిటికల్ యువజన జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని, బీసీల సమస్యలు తీర్చడంలో ముందుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షులకు, రాష్ట్ర అధ్యక్షులకు , బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దేవరకొండ డివిజన్ బీసీ పొలిటికల్ జేఏసీ యువజన అధ్యక్షులు సాయిరాంను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు ధనరాజ్ యాదవ్, నాగరాజ్ గౌడ్, తోటపల్లి మల్లేష్, నాదిరి శ్రీశైలం, బైరవకొండ బిక్షమయ్య, ముద్దం శివ గౌడ్, గజ్జ అనిల్ గౌడ్, ఎండి ఖలీల్ బేగ్, నాదిరి శ్రీశైలం, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన రసాయన ఎరువుల వినియోగం

- తగ్గిపోతున్న సేంద్రీయ వ్యవసాయం
- తగ్గుతున్న భూసారం

నవతెలంగాణ-మునగాల

ఏటేటా రసాయన ఎరువులు వినియోగం పెరిగిపోవడంతో భూసారం మరింతగా తగ్గిపోతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంటలపై ఎరువులు పురుగుమందుల వాడకం తారాస్థాయికి చేరడంతో రానురాను పంటలు దిగుబడులు కోల్పోయే అవకాశం వుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతే కాకుండా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందినే వాదనలు వినిపిస్తున్నాయి.పాతకాలంలో రైతులు పశువుల ఎరువులతోనే పంటలు పండించే వారు.పంటల్లో అధిక దిగుబడులు సావధించాలనే ఉద్దేశంతో రైతాంగం రసాయన ఎరువుల బాటపట్టారు.పర్టిలైజర్ పెస్టిసై డ్స్ వాడనిదే పంటలు పండవనే అపోహ రైతుల్లో నెలకొంది. దీంతో గత నాలుగైదు దశాబ్దాలుగా రసాయనాల వినియోగం పెరుగు తూవస్తుంది.భూముల స్వభావాన్ని బట్టి రైతులు ఎరువులు చల్లుకోవాలి. అలా కాకుండా ఇష్టాను సారంగా ఎరువులు వేయడం కనిపిస్తుంది.వరిపంటలకు ఎకరానికి 50 కిలోల కాంప్లెక్స్ ఎరువులు వేయాలని సూచిస్తున్నా రెండు బస్తాల వరకు వేస్తున్నారు. ఇంకా వరి పంటలు ఏపుగా పెరగాలని నత్రజని అధికంగా చల్లుతున్నారు.నత్రజనిని ఎక్కువగా వినియోగిస్తే పంటలపై చీడపీడలు ఆ శిస్తాయనే హెచ్చరి కలను కూడా లెక్క చేయటం లేదు.రసాయన ఎరువులను తగ్గించాలనే ప్రభు త్వాలు కోరుతున్నా రైతులు ఏ మాత్రం



పట్టించుకోవడం లేదు.భూసార పరీక్షల ఆధారంగానే రసాయన ఎరువులు వాడాలనే సూచనలను ఖాతరు చేయడం లేదు.వరి పంటలపై నత్రజని,భాస్వరం, పొటాష్, అంచనాలకు మించి వినియోగిస్తున్నారు. పంటలపై అనవసర పెట్టుబడులు పెట్టి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు .పూర్వ కాలంలో రైతులు తమ పశువుల పెంటను పొలాల్లో చల్లి పంటలు పండించే వారు.ఎకరాని పది ఎడ్ల బండ్ల పశువుల ఎరువును తోలేవారు.ప్రస్తుతం రైతుల ఇంట్లో కనీసం పాడిగేదెలు కూడా కరువయ్యాయి.దీంతో రైతాంగం మొత్తానికి మొత్తంగా రసాయన ఎరువులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు.సేంద్రియ ఎరువుల కొరతతో భూసారం బాగా దెబ్బతిని రానురాను పంట దిగుబడులు తగ్గుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.నత్రజని. భాస్వరం. పోటాష్ ఎరువులను తగ్గించి భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులను ఉపయోగించాలని సూచిస్తున్నారు.

పురుగు మందులు హానికరమే

విచక్షణా రహితంగా పురుగు మందులు వినియోగించినా భుసారం దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూసారం తగ్గుదలకు సస్యరక్షణ చర్యలు కారణమౌతాయని హెచ్చరిస్తున్నారు.కలుపు నుంచి పంట కోతకు వచ్చే వరకు అధికంగా పురుగు మందులు వాడటం వలన భూసారానికి తిప్పలు అధికమయ్యే అవకాశం వుందంటున్నారు.అంతే కాదు విషతుల్యమైన పురుగుమందులు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.వరితో పాటు నిత్యం ఉపయోగించే కూరగాయలపై కూడా పురుగు మందులను స్ప్రే చేస్తుంటారు.అలాంటి వాటిని ఆహారంలో తీసుకోవడం వలన ప్రజలు ప్రాణంతకమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది.

సేంద్రియ ఎరువులతో లాభాలు

సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారం పరిరక్షించుకోవచ్చని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. రై తులు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారించాల్సిన అవసరం వుందంటున్నారు.రసాయన ఎరు వులకు బదులుగా తమ భూముల్లో జనుము,పిల్లిపెసర, జీలుగు చల్లి దున్నితే అవసరమైన నత్రజని అందుతుందని తెలుపుతున్నారు.పశువులు. గొర్రెలు,మేకల పెంటకు కూడా ప్రాధాన్యత నివ్వాలని సూచిస్తున్నారు.

నిరుపేదలకు అండగా...
ఆరాధ్య ఫౌండేషన్

- ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జయపాల్ నాయక్



నవతెలంగాణ-సూర్యాపేట

నిరుపేదలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆరాధ్య ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డా. తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద జరిగిన వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తరింపజేస్తూ ఆపత్కాలంలో చేయూత అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కలవాల నరేష్,జిల్లా నాయకులు తునికి బద్రి,శ్రీనివాస్,దువ్వ గిరి,మొగిలి ప్రసాద్, చిరంజీవి,దారా శ్రీనివాస్, అరె శేఖర్ రెడ్డి,శంకర్ నాయక్, శరత్,అభిలాష్,ప్రసన్న కుమార్,వెంకన్న నాయక్,ధారాసింగ్,నల్గొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి,వెంకట చారి,నియోజకవర్గ నాయకులు,మండల అధ్యక్షులు,పౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్, ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు వెంకన్ననాయక్, ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు



బానోత్ వీర నాయక్, ఎర్రోజు కృష్ణ, లింగాల వెంకన్న గౌడ్, కేశవ చారి, వెంకటేష్, మధు, శ్రీను, సుమన్ నాయక్,రమేష్ నాయక్, జయరాంనాయక్, ధారాసింగ్, కట్టపోలోజు రవి చారి,కట్టపోలోజు వెంకట చారి,సదానంద చారి,తదితరులు పాల్గొన్నారు.



అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

నవతెలంగాణ-చండూరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి వైదొలగాలని సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు.బుధవారం మండల పరిధిలోనినేర్మట గ్రామంలో ఏర్పాటుచేసిన ఆ పార్టీగ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలని, సామాజిక, ఆర్థిక, సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనకేంద్రమంత్రి అమిత్ షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందరినీ అవమానపరచడమేనని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలనిడిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులుఈరటి వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, గుయ్యని పండు,లక్ష్మమ్మ, యాదయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుతూ, ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు డిమాండ్ చేశారు.మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేసి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను, నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పూలదండ, శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ హెల్త్‌కార్డులను ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వెంటనే విధులలో చేరే విధంగా చూడాలనికోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కొనతం శ్రీనివాస్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దర్శనం వెంకన్న జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి ,సంఘం మండల అధ్యక్షులు అరూరు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య, కోశాధికారి గడ్డమీద శ్రీను, సీనియర్ నాయకులు కట్టారమేష్, మిర్యాలదామోదర్, దడిపెల్లి వెంకన్న,తొర్ర ఉప్పాలయ్య,చింతొజు శ్రవణ్‌కుమార్,అనిత, ముత్యం అశోక్, సునీత, సృజన, పులిగిల్ల నర్సయ్య, జోరుక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరికి సేవ చేయడమే నా కర్తవ్యం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



ఊరిలో ఎక్కడ ఆపద ఉన్న అక్కడ ప్రజల ఇబ్బందులను తీరుస్తూ సేవ చేయడమే తన కర్తవ్యం అని సామాజిక సేవకులు పగడాల సైదులు యాదవ్ అన్నారు.బుధవారం తిరుమలగిరి ఆవాస గ్రామం బడాయిగడ్డ లో తన సొంత ఖర్చులతో జేసీబీతో పేరుకుపోయిన చెత్త చెదారం,కంప చెట్లను తొలగించారు .దీంతోగ్రామ ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు.

ఏఎస్సై ఇంద్రపల్లి ప్రకాష్ గృహప్రవేశానికి పలువురు హాజరు

రాజపేట : రాజాపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా చక్కటి విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ ఇంద్రపల్లి ప్రకాష్ గృహప్రవేశానికి బుధవారం పలువురు హాజరయ్యారు.హైదరాబాద్ మేడిపల్లి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు చింతల రాజు, పుల్లూరు శ్రీనివాసులు, బొక్క జంగారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మదోత్ విఠల్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజినాయక్, రమేష్‌నాయక్, బాలనర్సయ్య, చందు నాయక్, ఎంఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఇంజ మహేష్, కోయ బాలరాజు, పెద్దల సమ్మయ్య, వ్యాపారవేత్త జంగారెడ్డి, ఆప్తులు బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

ఇండ్ల మంజూరులో మత్స్య కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లలో మత్స్య కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కందుల హనుమంతు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలకేంద్రంలోని సంఘం భవనంలో సొసైటీ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం సామాజిక బాధ్యతగా అన్ని రంగాల్లో ప్రాధాన్యతను నివ్వాలని కోరారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి పిట్టల మచ్చగిరి, డైరెక్టర్ కందుల శ్రీను, రేపాక రాజు, బైరబోయిన వేణు, పెద్దబోయిన మీనమ్మ, బచ్చ అంజమ్మ, సభ్యులు బైరబోయిన రమేష్, జినుకల రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి

నవతెలంగాణ-చండూరు



భారత దేశ మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా మండల, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుడిగ జంగాల కాలనీలో మిని వాటర్ ట్యాంక్ ను, పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున, యువ మోర్చా రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రావిరాల శ్రీను,జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, కాసాల వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి భువనగిరి పార్లమెంటు సభ్యులు చమాల కిరణ్ కుమార్ రెడ్డి పూల బొకే అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్మెస్ పి రష్ట కార్యవర్గ సభ్యులు ఆడెపు నాగర్జున మాదిగ, ఏడుకొండలు మాదిగ తెలిపారు. బుధవారం మండలంలో నిర్వహించిని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షునిగా ఏదుల ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మండల కార్యదర్శిగా పంది అనిల్, ప్రచార కార్యదర్శిగా ఆదిరాల రమేష్‌ను ఎన్నుకోగా నియోజకవర్గ సలహాదారులుగా మాజీ సర్పంచులు పంది శ్రీను, గడ్డం శ్రీరాములును ఎన్నుకున్నారు., ఎం ఎస్ పి ప్రచార కార్యదర్శులుగా జాను, బక్కలయ్య, వస్కుల శ్రీను తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాద్లోని ట్యాంక్ బండి వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎదుర్ల ఎల్లయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల ఎంఆర్పిఎస్ ,ఎంఎస్పి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నిరుపేద కుటుంబం దాసరి సతీష్ స్వప్నల పూరి గుడిసె ఇటీవల విద్యుద్ఘాతంతో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్‌అహ్మద్ షరీఫ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల నగదు, 25కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు, స్టీల్ సామాన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పల్లె కిశోర్, అహ్మద్, బాలాజీనాయక్, తాజ్‌బాబా, దైద శ్రీ నివాస్, సందీప్‌కుమార్, దైద కిరణ్‌కుమార్, అహ్మద్ ఆరీఫ్, బాలాజీ, యాదగిరి, ఆమీర్‌అలీ, చరణ్, సీతారాం, రాఘవ, రఫి, రషీద్, శంకర్, సత్యం, రూహిద్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR AT NALGONDA DISTRICT FILE NO.A,A.CF.NO MNL/NLG/431/2024

BETWEEN:
M/S SURYAPETA CHIT FUND PVT LTD. SURYAPET BRANCH, REP BY ITS MANAGING DIRECTOR/FORE MEN POLA RADHAKRISHNA ....DISPUTANT
AND
MOHAMMAD AMJAD ALI KHAN & OTHERS ... OPPONENTS

TO,
1. Sri Amjadali Khan Mohammad S/o inayath All Khan Age:54 Yrs, Ftatno:105 Dwarakamai Apartment 60 Ft Road, Suryapet,Suryapet Dist. Designation: Teacher ,Z P H S Mothey , Dist: Suryapet, Pin:508213
2. Sri Salaam Khan Mohammad Abdul S/o Jateel Khan, Age: 55yrs H.No: 3-5-156/3 Jammigadda Suryapet, Designation: Teacher M P U P S VI. CHANDUPATLA Ma :MADDIRALA Dist Suryapet, Pin:508280
3. Sri Lingaiah Soorarapu S/o Yesaiah, Age: 45yrs H.No:1-8-76/7/3/3, Bagathsingh Nagar, Opp: Khammam Petrol Bunk Suryapeta-508213 Designation: Teacher, Vi: Anajipuram Ma: Penpahad Dist: Suryapet, Pin: 508213
4. Sri Anand Kishore Lachimalla S/o Ramutu, Age 46 Yrs, H.No:1-7-207/2/41J/2 Opp: Ammagarden Khammam Road Suryapet 508213. Teacher Z P H S Mothey Dist: Suryapet, Pin:508212
5. Sri Ramarao Likki S/o Venkaiah, PostaVill: Thogarrai Mdl: Kodad, Dist: Suryapet 508238, Designation: Teacher , Z P H S, VI, DURAJPALLY Dist: Suryapet, Pin:508213.

Whereas the Above named disputed filled the Dispute against all the opponents non payment Of subscription U/S. 32 of Chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of Chits/ Arbitrator Nalgonda in person or by Pleader duly on 8- 01-2025 at 11.00 a.m. into showcause why the application should not be complied with that we may cause for to be done Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filled the case will be deposed on its merits as exparte.

//By order the Dy. Registar of chits/Arbitrator Nalgonda Town and Dist.//

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE YADADRI BHONGIRI DISTRICT AT: BHONGIRI
L.A.NO. 240 OF 2023
IN
O.S.NO. 348 OF 2019

BETWEEN:-
Kominldi Sanjeeva Reddy and another ...Petitioners/ Plalntiffs
AND
Racherla Vijaya Laxmi ...Respondent/defendant

Raeherla Vijaya Lagmi, W/o. late R.Badraiah, Aged about 66 years, Occ: House hold, R/o.Warasiguda,Secunderabad, Perm anent R/o.Nemaragomula village, Bibinagar Mandal,Yadadri-Bhongir District.

You are hereby informed that the Petitioners/Plaintiffs in the above suit had initiated a suit seekingfor the relief of Specific Performance of agreement of sale deed dated 25.06.2003 against you and after full-length trial the said suit was decreed on15.03.2022 in their favour by directing you to execute a regular registered sale deed in favour of the the petitioner/plaintiff No.2 pertaining to the suit schedule property within three months from the date of passing of the decree and judgment dated 15.03.2022. Subsequently the petitioners/ plaintiffs herein filed a separate petition U/ Dec.151 of C.P.C., by stating that in spite of the directions passed by this Hon'ble court by way of decree and judgment dated 15.03.2022 you did not come forward to execute a regular registered sale deed in favor of the petitioner/ plaintiff No.2 pertaining to the suit schedule property, in spite of the petitioner/plaintiff No.2 ready and willing to perform their part of contract for payment of the balance sale

consideration of Rs. 10,000/ - (rupees Ten thousand only) and as such the petitioner/ plaintiffs have deposited the said balance sale consideration of Rs.10,000/ - (rupees Ten thousand only) before this Hon'ble court and prayed this Hon'ble court to execute a regular registered sale deed in favour of the petitioners/ plaintiff No.2 pertaining to the euit schedule property. Further Petitioners/ Plaintiffs sent notice to you to the above said address, but you have not received the said notice sent from the above said Hon'b1e Court and also through Regd.Post, as per the orders of the above said Hon'ble Court. Hence, you are hereby informed that the above Petitioner/ suit is stood posted to 02.01.2026 for your appearance and as such you have to appear before the above said court at 10.30 a.m., on 02.01.2025 either in person or through your counsel duly instructed, without fail. Otherwise, the matter will be decided exparte. Hence this Notice.

(By order of the court)
GAJJALA VENKATAREDDY
ADVOCATE
Chamber of Lawyers'Collective
Plot No. 80/ B, H.No. 11-13-177/1,
Road No.3, Green Hills Colony,
Kothapet, Hyd-500102,
Ce11Ro.9989286688.